ప్రజాశక్తి

శనివారం 25 నవంబర్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా







సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చిత్రంలో జెసి సంపత్‌కుమార్, కమిషనర్ దినకర్, డిఆర్‌ఒ నాగేశ్వరరావు


తప్పుల్లేని తుది ఓటర్ల జాబితాకు చర్యలు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ఓట్లర నుండి అందిన అభ్యంతరాలు, ఫిర్యాదులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారా దోషరహిత తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీ రావు....చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. సంక్షిప్త ఓటర్ల జాబితాపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా నగరంలోని ఆయన ప్రధాన కార్యాలయం నుండి శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ ద్వారా 71,827 దరఖాస్తులు రాగా, వాటిని క్షేత్రస్థాయిలో విచారించి అంగీకరించిన 27,933 దరఖాస్తులను ఈరోల్‌లో అప్డేట్ చేశామని, ఇంకా పెండింగ్‌లో ఉన్న 36,285 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేసిన నాటి నుండి నేటి వరకు నమోదైన ఫారం 6 సంబంధించి 12,569 దరఖాస్తులు రాగా, ఇంకా పెండింగ్‌లో ఉన్న 7,853, దరఖాస్తులను పరిష్కరిస్తున్నామని, ముఖ్యంగా 30 రోజులకుపైగా పెండెన్సీలో ఉన్న వాటిపై దృష్టి పెట్టామన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండర్క్, డిఆర్‌వో ఎస్.వి.నాగేశ్వరరావు, నియోజకవర్గ ఇఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రెండో విడత

ఇళ్ల స్థలాల మంజూరెప్పుడో ?



- లబ్ధిదారులు 19,029 మంది
- 494 ఎకరాల భూ సేకరణకు ప్రతిపాదనలు
- అంచనా వ్యయం రూ. 370 కోట్లు

రెవెన్యూ డివిజన్ పేరు	లబ్ధిదారులు సంఖ్య	భూసేకరణ (ఎకరాల్లో)	అంచనా విలువ (కోట్లలో)
బందరు	02,595	064.00	025.38
గుడివాడ	11,529	291.63	257.73
ఉయ్యూరు	04,905	137.82	087.18
మొత్తం	19,029	494. 35	370.30

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

"నిరుపేదల సొంతింటికలను సాకారం చేస్తాం. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తాం" అని ప్రభుత్వం చెబుతున్న మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. వైఎస్సాఆర్ గృహ నిర్మాణ పథకం రెండో విడతలో అర్హులైన లబ్ధిదారులు ఇళ్ల స్థలాల కోసం సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్నారు. 40 వేల మందికిపైగా దరఖాస్తులను పరిశీలించిన అధికార యంత్రాంగం కృష్ణాజిల్లాలో 19,029 మందిని అర్హులుగా గుర్తించింది. వారికి స్థలాలు పంపిణీ చేసేందుకు 494.35 ఎకరాల మేర భూ సేకరణ జరపాలని, అందుకు రూ.370.30 కోట్లు అవసరమవుతాయని అధికారులు ఏడాది క్రితం ప్రభుత్వానికి నివేదిక పంపారు. కానీ ఇంత వరకు నిధులు విడుదల చేయలేదు. దీంతో రెండో విడతలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఎప్పటికి మంజూరవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

వైఎస్సార్ జగనన్న కాలనీల్లో మొదటి విడతగా రెండేళ్ల క్రితం లక్ష మందికిపైగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను ప్రభుత్వం మంజూరు చేసింది. అర్హులకు ఇళ్ల స్థలాల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రభుత్వం ప్రకటించింది. అర్హులకు తొంబై రోజుల్లోనే ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం అవకాశం ఇవ్వడంతో జిల్లాలో 40 వేల మందికిపైగా పేదలు ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 19,029 మందిని అర్హులుగా గుర్తించారు. బందరు, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్లలో కేవలం 7,500 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించారు.

గన్నవరం నియోజకవర్గంలో అత్యధికం

గుడివాడ రెవెన్యూ డివిజన్లో అత్యధికంగా 11,529 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ డివిజన్‌లోని గన్నవరం నియోజకవర్గంలో అత్యధికంగా బాపులపాడు మండలంలో 6,052 మంది, గన్నవరంలో 3,732, బాపులపాడులో 1,1,152 మంది చొప్పున మొత్తం 10,936 మందిని అర్హులుగా గుర్తించారు. అయితే సార్వత్రిక ఎన్నికల ముందు స్థలాలు పంపిణీ చేసి ఓట్లు సాధించడానికి అధికార పార్టీ నేతలు పావులు కదుపుతున్నారనే చర్చ జరుగుతోంది.



బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన, వేదికపై ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ సామినేని





పాలనలో మార్పులు దేశానికే ఆదర్శం

- వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్రలో మంత్రి ధర్మాన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో తీసుకొచ్చిన మార్పులు దేశానికే ఆదర్శవంతంగా నిలిచాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో శుక్రవారం వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర జరిగింది. ఈయాత్రకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు బైకులు, ఆటోలు, మినీ లారీలు, బస్సుల్లో వేలాదిమంది తరలివచ్చారు. పట్టణ సమీపంలోని ఎస్‌జిఎస్ కళాశాల, దుర్గాపురం వైయస్సార్ సర్కిల్, కమల సెంటర్, బస్టాండ్, ఎన్టీఆర్ సర్కిల్ నుండి బలుసుపాడు రోడ్ వరకు బస్సు యాత్ర సాగింది. బస్సుపై ఉన్న నేతలు...ప్రజలకు అభివాదం చేస్తూ యాత్ర సాగింది. అనంతరం బలుసుపాడు నాలుగు రోడ్ల కూడలి వద్ద రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను అధ్యక్షతన భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభలో మంత్రి ధర్మాన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత అనేక ప్రభుత్వాలు రాష్ట్రంలో, కేంద్రంలో పాలన సాగించాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికీ, గత ప్రభుత్వాలకు ఎంతో తేడా కనిపిస్తోందన్నారు. దేశంలో ఉన్న 29 రాష్ట్రాలు సైతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవైపు చూసేలా సిఎం జగన్ పరిపాలన సాగుతోందన్నారు. గత నాలుగున్నరేళ్లలో రాష్ట్రంలో అభివద్ధి, సంక్షేమంలో ఎంతో మార్పు తెచ్చారన్నారు. ఒక గ్రామంలో సంక్షేమ పథకాలు అందుకోవటం కోసం ఏ బలం, ఏ మతం, ఏ కులం అవసరం లేదని, అర్హత ఆధారంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తాను అధికారంలోకి వస్తే ఏమి చేస్తారో చెప్పలేని స్థితిలో ఉన్నారని అన్నారు. ఏ రాష్ట్రంలోనైనా ఆంధ్రప్రదేశ్ కంటే నిత్యావసర వస్తువుల తక్కువ ఉన్నాయో చెప్పాలన్నారు. తక్కువ రేటుకు ఎవరు విద్యుత్ ఇస్తున్నారో చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మంచి మెజార్టీతో గెలిచాలని, ఆయన ఈసారి మంత్రి అవుతారని, ప్రజాభిమానం గల నాయకులను పదికాలాలు మంచిగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమ ధ్యేయంగా పరిపాలన సాగిందన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో అత్యధిక మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలో ఉన్నారన్నారు. ఈ ఘనత సిఎం జగన్మోహనరెడ్డిదేనని అన్నారు. ప్రభుత్వ సేవలు నేరుగా ఇంటి వద్దకే అందుతున్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు (మిగతా 6లో)

దుర్గగుడి చైర్మన్‌పై దాడి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గగుడి చైర్మన్, విజయవాడ వైసిసి సీనియర్ నాయకులు కర్నాటి రాంబాబుపై శుక్రవారం దాడి జరిగింది. ఇటీవల మరణించిన తన తండ్రి సమాధి వద్ద దీపం పెట్టేందుకు శ్మశాన వాటిక వద్దకు వెళ్లిన ఆయనపై కొందరు యువకులు దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో కృష్ణ అనే వ్యక్తి బీరు బాటిల్‌తో రాంబాబుపై దాడి చేయగా, తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రాణాపాయం లేదని డాక్టర్లు వెల్లడించారు. దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



చికిత్స పొందుతున్న రాంబాబు

మహాధర్నాను విజయవంతం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు నిరసనగా ఈనెల 27, 28 తేదీల్లో జింఖానా గ్రౌండ్‌లో జరిగే కార్మిక రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు పిలుపునిచ్చింది. స్థానిక గవర్నర్‌పేట బాలోత్సవ భవన్‌లో శుక్రవారం ఈ మహాధర్నా కరపత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.దుర్గారావు, ఎం.వి.సుధాకర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజానీకం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ధరలు సూచి పెరుగుదల నిత్యావసర వస్తువుల ధరల ప్రభావాన్ని తెలియజేస్తున్నదని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 500కు పైగా రైతు సంఘాలుతో ఉన్న సంయుక్త కిసాన్ మోర్చా, 400కు పైగా ఉన్న కార్మిక ఉద్యోగ ప్రజా సంఘాలు సమైక్యంగా ఈనెల 27 నుండి మూడు రోజులపాటు మహా పడావ్ అన్ని రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నాయని చెప్పారు. నగరంలోని జింఖానా గ్రౌండ్‌లో ఈనెల 27, 28 తేదీల్లో జరిగే ధర్నాకు నగర ప్రజానీకం మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.సీతారాములు, వై.సుబ్బారావు, ఎం.బాబూరావు, టి.తిరుపతమ్మ పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సిఐటియు నేతలు

నిర్లక్ష్యపు సమాధానం సరికాదు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సమస్యలపై వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన నాయకులతో డివైఇఒ నిర్లక్ష్యంగా మాట్లాడటం సరికాదని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జగ్గయ్యపేట పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు డివైఇఒ వచ్చారని తెలుసుకుని వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లినవారిపట్ల డివైఇఒ ప్రవర్తన సరికాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం సోమేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు జి గోపి నాయక్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అనేక రకాల సమస్యలుంటే విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై కొన్ని నెలలు గడుస్తున్నా నేటికీ పూర్తిస్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో నాడు – నేడు పనులు పూర్తవకపోవడం, క్లాస్ రూమ్‌లు సరిగా లేకపోవడం, కొన్ని పాఠశాలలో టీచర్ల కొరత ఉన్నాయన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు

విద్యార్థుల దగ్గర్నుంచి కార్పొరేట్ విద్యాసంస్థలు వేలకు, వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న డి.వై.ఈ.ఓ చూస్తూ చూడనట్టు వ్యవహరించడం సరైనది కాదని అన్నారు. సరైన వసతులు లేనటువంటి పాఠశాలలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయనను ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన డివైఇఒపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని, విద్యార్థుల సమస్యలు పట్టించుకోని డివైఇఒను వెంటనే సస్పెండ్ చేయాలని వారి డిమాండ్ చేశారు.



ప్రవీణను సన్మానిస్తున్న న్యాయవాదులు

ప్రవీణకు న్యాయవాదుల సన్మానం

ప్రజాశక్తి - నందిగామ : ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సంక్షేమం, సాధికారిత, మహిళా సంక్షేమం ఫిర్యాదుల కమిటీ సభ్యురాలిగా నియామితులైన కురగంటి ప్రవీణను తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాట్రా సత్యనారాయణ, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి ఎక్కిరాల హనుమంతరావు, నందిగామ లీగల్ సెల్ ఉపాధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, బార్ సెక్రెటరీ పి.ప్రకాష్, సీనియర్ న్యాయవాదులు చావలి సాంబశివరావు, గంటా నాగేశ్వరావు, న్యాయవాదులు పాల్గొన్నారు. నందిగామ ఒకటో వార్డు ఇన్‌ఛార్జ్ ఇంటిమాల ఆనంద్ పాల్గొన్నారు.



ఫ్లోరోసిస్ వ్యాధిపై సామాజిక సర్వే చేస్తున్న వైద్య సిబ్బంది

ఫ్లోరోసిస్‌పై సామాజిక సర్వే

ప్రజాశక్తి కంచికచర్ల : గొట్టుముక్కల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఫ్లోరోసిస్ వ్యాధిపై సామాజిక సర్వే నిర్వహించారు. ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శ్రవణ్ కుమార్, జిల్లా కన్సల్టెంట్ డాక్టర్ బద్రినాథ్, సిహెచ్ఒ, డి.స్నేహ తదితరులు సర్వేలో పాల్గొన్నారు. ఫ్లోరోసిస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ప్రతిరోజూ తీసుకునే ఆహారం పోషక విలువలు కలిగి ఉండాలన్నారు. ఫ్లోరైడ్ రహిత మంచినీటిని తాగాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. నల్ల ఉప్పుతో తయారు చేసిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని, పిల్లలకు పార్సిల్ ఫుడ్ ఇవ్వకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని తొర్రగుంటపాలేనికి చెందిన ముత్యాల శేషగిరి రావు తెలుగుదేశం పార్టీపై అభిమానంతో, శ్రీరాం సోదరులపై నమ్మకంతో శుక్రవారం పట్టణంలో మాజీ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ నివాసంలో చిన్నబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి తాతయ్య పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్లను పరిశీలించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి - గంపలగూడెం: శుక్రవారం మండలంలోని గాదెవారి గూడెం గ్రామంలో జరిగిన ఓటర్ల వెరిఫికేషన్ కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో కే మాధవి పాల్గొన్నారు. గ్రామం నుండి కొందరి ఓటర్ల తొలగింపు విషయమై కొన్ని ఫిర్యాదులు అందిన నేపథ్యంలో స్థానిక తహశీల్దార్ జి బాలకృష్ణారెడ్డి ఈ ప్రక్రియ చేపట్టారు. తనిఖీ జరుగుతున్న సమయంలో స్థానిక సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు పాల్గొని తమ గ్రామంలో కొందరు కూలి పనుల నిమిత్తం పొరుగు గ్రామాలు వెళ్లారని, వారి పేర్లను తొలగించాల్సిన అవసరం లేదన్నారు. మరోచట ఎక్కడ ఓట్లు కలిగి ఉండలేదని, యథాతథంగా వాటర్ లిస్టును కొనసాగించాలని కోరారు.



వెరిఫికేషన్ చేస్తున్న అధికారులు

మనుషుల అక్రమ రవాణా నివారణ అందరి బాధ్యత

ప్రజ్వల సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య

ప్రజాశక్తి - నందిగామ : మనుషుల అక్రమ రవాణాను నిరోధించడం అందరి బాధ్యత అని ప్రజ్వల సీనియర్ కోఆర్డినేటర్స్ చంద్రయ్య, సురేష్ కుమార్, కె.వి.ఆర్ కాలేజ్ నందిగామ వైస్ ప్రిన్సిపాల్ రజినీకాంత్ పేర్కొన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో మనుషుల అక్రమ రవాణాపైన శుక్రవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా ప్రపంచంలోనే అతి పెద్ద నేరంగా ఉందన్నారు. ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు, మహిళలు దీనికి గురవుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు దీనిపైన అవగాహనా కలిగి ఉండాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగం, సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారని తెలిపారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్స్ చంద్రయ్య, సురేష్ మాట్లాడుతూ ఈ అక్రమ రవాణాకు, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 28 సంవత్సరాలుగా పద్మ శ్రీ డాక్టర్ సునీత కష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిషు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యా శాఖ, న్యాయ శాఖల సమన్వయముతో ఇప్పటి వరకు 28200 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికి పునరావాసం కల్పించినట్లు తెలిపారు. ప్రతి స్కూల్స్, కాలేజీల్లో ప్రతి గ్రామాల్లో స్టూడెంట్ విజిలెంట్ గ్రూప్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా అందరూ అప్రమతంగా ఉంటారన్నారు. వాటి వల్ల ఇబ్బందులు పడిన సందర్భాలలో 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని కోరారు. ఈ శిక్షణలో విద్యార్థులకు లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల సీనియర్ కోఆర్డినేటర్స్ చంద్రయ్య, సురేష్ కుమార్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ శివ,అనిల్ , ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ప్రజ్వల సీనియర్ కోఆర్డినేటర్స్ చంద్రయ్య



వైసిపి జెండా ఆవిష్కరించిన నాయకులు

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా జగన్ పాలన

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతుందని వైసిపి మండల అధ్యక్షుడు బొంత సాంబశివరావు అన్నారు. దాములూరు గ్రామంలో శుక్రవారం నాడు ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ పాలనలో ప్రజలకు జరిగిన మేలును వివరించారు. ప్రతిపక్షాలు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. అనంతరం వైసీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మధుసూదనరావు,వైసీపీ మండల అధ్యక్షుడు బొంతా సాంబశివరావు, ఎంపీటీసీ, వార్డు సభ్యురాలు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు మండల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి వత్సవాయి : వత్సవాయి మండల పిఆర్‌టియు అధ్యక్షులు అద్దంకి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో అధ్యక్షులుగా అద్దంకి సుధాకర్ ప్రధాన కార్యదర్శిగా వొరుగు శ్రీనివాసరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె నవాబ్ జానీ, ఎన్నికల పరిశీలకునిగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆవుల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు నజీర్.పాల్గొన్నారు.


నకిలీ మందులతో ఎండిన మిరప చేను

చేతులెత్తేసిన కంపెనీ యాజమాన్యం



ఎండిపోయిన మిర్చితోట

ప్రజాశక్తి - గంపలగూడెం: కొండ నాలుకకు మందేస్తే అసలు నాలుక ఊడిన చందంగా ఉంది పెనుగొలను గ్రామానికి చెందిన ఓ రైతు గాథ. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం పెనుగొలను గ్రామానికి చెందిన బంధం తిరుమలయ్య తనకున్న 1.25 ఎకరాలు మిర్చి పంటను సాగు చేశాడు. ఇటీవల పంటకు పురుగు, బొబ్బర తెగులు రావడంతో మందులు అవసరమయ్యాయి. తన వద్ద ఆర్థిక స్థోమత లేక ఖమ్మం జిల్లా చింతకాని మండలం రేపల్లెవాడకు చెందిన తన బంధువు ఎం.లాలయ్యను పురుగు మందులు ఇప్పించాలని ఆశ్రయించాడు. లాలయ్య చింతకాని మండలం నాగులవంచలో ఉన్న తెలంగాణ ఆగ్రో రైతు సేవా కేంద్రం తనకు తెలుసని ఆ దుకాణంలో అక్టోబర్ చివరి వారంలో మందులను ఇప్పించాడు. బ్లాక్ 250 ఎమ్మెల్1, రూ:1550, బ్లాక్ 500 ఎమ్మెల్ 1, రూ:780, అగ్రి ప్రో 500 గ్రాములు–1, రూ.620, అగ్రి ప్రో 250 గ్రాములు–1, రూ:330 ధరల చొప్పున మందులు కొనుగోలు చేసి రసీదు తీసుకున్నారు. సదరు మందులను ఇంటికి తెచ్చి కొన్ని రోజులు భద్రపరిచినట్లు తెలిపాడు. పంట పొలాన్ని పరిశీలించిన అనంతరం రాగాలు పెరుగుతున్న నేపథ్యంలో అందులో రెండు రకాలను దుకాణదారులు చెప్పినట్లుగా పిచికారి చేసినట్లు చెప్పాడు. తెల్లవారి చూడగా మిరప చెట్లు వాడిపోయాయి. మరల తదుపరి రోజు పరిశీలించగా, పూర్తిగా తోట ఎండిపోయినట్లు కనిపించింది. గాబరా పడిన రైతు పునరాలోచన చేసి తన వద్ద మిగిలిన మందును మరో రెండు చెట్లకు పిచికారి చేయగా, తెల్లవారు వచ్చి చూస్తే అదే పరిస్థితి ఎదురైనట్లు వాపోయాడు. ఈ విషయాన్ని దుకాణదారుకు తెలియజేయగా, కంపెనీకి సంబంధించిన ప్రతినిధిని పంపి పరిశీలించారు. తాను సైతం మరో కొన్ని మొక్కలకు అదే మందుని పిచికారి చేసి తదుపరిరోజు పరిశీలించగా, మొక్కలు వాడిపోయినట్లు గమనించారు. ఈ విషయాలను కంపెనీ ఏజెంట్ మూటగట్టుకుని అటు దుకాణదారులు, కంపెనీ యజమానులకు విన్నవించాడు. ఈ పరిస్థితుల్లో రోజులు గడిచిన రైతుకు ఎటువంటి సమాచారం రాకపోవడంతో తిరిగి దుకాణదారులను బాధిత రైతు ఆరా తీశాడు. ఈ సందర్భంలో మేం ఏమి చేసేది లేదు మీ చేతనైంది చేసుకోమంటూ, చేతులెత్తేసినట్లు రైతు కంటతడి పెట్టాడు. ఇప్పటికే లక్షన్నర వరకు పెట్టుబడి పెట్టానని కంటతడి పెడుతున్నాడు.



మందుల కొన్న రసీదు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు మండలం, మునకుళ్ళ రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి శుక్రవారం ప్రారంభించారు. రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ శీలం నాగ నర్సిరెడ్డి, జెడ్పిటిసిలు వై.రామచంద్రారెడ్డి, భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, సర్పంచ్ సిరికొండ కుమారి, సొసైటీ అధ్యక్షులు వెదురు గోపిరెడ్డి, తుమ్మూరు వెంకటేశ్వర రెడ్డి, ఎంపిటిసి ఎంపీటీసీ నర్సింగ్ వెంకటకష్ణ, ఏవో పద్మావతి, పిడిఎస్ డీటీ శ్వేత రైతులు, తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎంఎల్ఎ కొక్కిలిగడ్డ రక్షణనిధి

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- 'పల్లెకు పోదాం'లో పలువురు వక్తలు

ప్రజాశక్తి-మోపిదేవి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఇంటి వద్ద అద్భుతమైన మంచి స్పందన వస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివనాగ మల్లేశ్వరరావు అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం గ్రామ సచివాలయ పరిధిలో శుక్రవారం సాయంత్రం రాష్ట్రానికి మళ్లీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని పార్టీ మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు (బుల్లి) ఆధ్వర్యంలో నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ కోసూరు అనూష అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తొలుత పార్టీ జెండాను బుల్లి ఎగురవేశారు. గ్రామంలో ప్రస్తుత, గత ప్రభుత్వాల పనితీరును గహల వారిని అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పార్టీ కన్వీనర్ గరికిపాటి రేణుకయ్య నివాసంలో పార్టీ నేతలు సమావేశమై గ్రామ పార్టీ కమిటీలు, సమస్యలపై చర్చించి, అక్కడే బస చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సనకా వెంకట రాజేష్ బాబు, మండల పార్టీ యూత్ కన్వీనర్ బచ్చు దిలీప్, పంచాయతీ ఉప సర్పంచ్ కోసూరు రాధాకష్ణ మూర్తి, పేరెంట్స్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ యక్కటి గిరిధర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి గూడూరు :** గూడూరు మండలం కంకటావ గ్రామంలో శుక్రవారం ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా వచ్చిన గూడూరు మండల పరిషత్ అధ్యక్షుడు సంగా మధుసూదనరావు జగనన్న సంక్షేమ బోర్డులను ఆవిష్కరించి, జండా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం వైస్సార్సీపీ పార్టీ గ్రామ నాయకులు మరియు గ్రామస్తులతో సమావేశమై పలు అంశాలు చర్చించారు. కార్యక్రమంలో వీరితో పాటు జడ్పీటీసీ వేముల. సురేష్ రంగబాబు, మండల పార్టీ అధ్యక్షులు పర్ణం. పెదబాబు, వైస్ ఎంపీపీ నేతల కుటుంబరావు, వైస్ ఎంపీపీ నేతల కుటుంబరావు, ఆర్ వి పల్లి సర్పంచ్ జమదగ్ని, పీ ఏ సీ ఎస్ అధ్యక్షులు బొర్రా దుర్గారావు, మట్టా గురునాథం, మండల యువనాయకులు జక్కా రాజేష్, డైరెక్టర్ బత్తిన నాగత్రినాథ్, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** అర్హత కలిగిన లబ్ధిదారులకు నూరు శాతం లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వ పరిపాలన సచివాలయం ద్వారా కొనసాగుతుందని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో శుక్రవారం పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా ఎంపిడిఓ శేషగిరిరావు మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ వివిధ పథకాల కింద 20 కోట్ల రెండు లక్షల 46వేల 915 రూపాయలు లబ్ధి చేకూరిందని అన్నారు. **ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్:** ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తున్నది సీఎం జగన్మోహన్రెడ్డి మాత్రమేనని మండల అధ్యక్షుడు నక్క గాంధీ అన్నారు. బాపులపాడు మండలం బండారిగూడెం గ్రామంలో సచివాలయ వద్ద గురువారం జగన్ ఎందుకు కావాలి పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని లబ్ధిదారులకు ఎంత మేర సంక్షేమ పథకాలు అందించారో వివరిస్తూ ఏర్పాటు చేసిన సంక్షేమ లబ్ధిదారులతో కూడిన బోర్డును ,ఎంపీపీ నగేష్,జడ్పిటిసి గంగాభవానిలతో కలిసి ఆవిష్కరించారు. పార్టీలకు అతీతంగా సంక్షేమం అందజేస్తున్నామని అదేవిధంగా అభివద్ధిలో కూడా ఎక్కడా వెనుకడుగు వేయలేదని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు బర్రె లెనిన్, టిడిపి నాయకులు కొండేటి నాగరాజు,పీకే బాలయ్య గ్రామసులతో కలిసి డ్రైనేజీ సమస్యను అధికారులు దష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. వారం రోజుల్లో వీధుల్లో డ్రైనేజీలో పేరుకుపోయి పూడికలు తీయించి సమస్యను పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నగేష్, జడ్పిటిసి గంగాభవాని, కన్వీనర్ అవిరినేని శేషగిరిరావు, ఎంపీడీవో జోగేశ్వరరావు,గ్రామ సర్పంచ్ అమ్మాజీ తిరుపతిరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో ముందుందని గురజాడ ఉపసర్పంచ్ సుకుర్ ఖాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని గురజాడ కార్యక్రమంలో పల్లెకి పోదాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుకుర్ ఖాన్ మాట్లాడుతూ అమ్మబడి, నాడు నేడు, రైతు భరోసా, వైయస్సార్ నేస్తం తదితర పథకాలతో ప్రభుత్వం పేదలను ఆదుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, మండల సూపర్డెంట్ రాజు, మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంబపు రాంబాబు, కార్యదర్శి తాళ్లూరి వెంకటరమణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని పెంజెండ్ర గ్రామ సచివాలయం వద్ద "పల్లెకు పోదాం" కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వల్ల లబ్దిపోందిన వారి వివరములు వాటి వల్ల గ్రామ ప్రజలకు ప్రయోజనము ఎలా కలిగిందో ఈ కార్యక్రమాల వల్ల గ్రామాలు ఎలా అభివద్ధి చెందుతున్నవో ఒక డిస్ ప్లే బోర్డు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి శశి భూషణ్, గుడివాడ ఎన్.టి.ఆర్. స్టేడియం వైస్ చైర్మన పాలేటి చంటి , సర్పంచ్ రేమల్లి తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.


బాపులపాడు మండలంలో...


మోపిదేవి మండలంలో...

పేదరిక నిర్మూలనే లక్ష్యం

- విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్

ప్రజాశక్తి - మొవ్వ : పేదరికం నుండి విముక్తే ధ్యేయంగా ఐక్యత విజయపథం యాత్ర కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ కార్యదర్శి, విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ అన్నారు. పేదరికంతో మగ్గుతున్న సమాజంలో మార్పుని, చైతన్యాన్ని తీసుకొచ్చి ఎస్సీఎస్టి, బీసీ, మైనార్టీ అభ్యున్నతి కోసం 91 రోజులుగా ఐక్యత విజయపదం యాత్ర ద్వారా గ్రామాలలో ప్రచారం చేస్తున్న విజయ్ కుమార్ శుక్రవారం మొవ్వ సెంటర్లో ప్రసంగించారు. రికార్డ్ స్థాయిలో ఇళ్ల పట్టాలను, వ్యవసాయ కూలీలను భూ యజమానులుగా మార్చడమే ఈ ఐక్యత విజయ పదం ప్రధాన ఉద్దేశం అన్నారు. ప్రజలను ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను చైతన్యవంతం చేయటం కోసమే తన ధ్యేయమని వివరించారు. నిరక్షరాశ్యులైన ప్రజలలో అక్షర జ్యోతిని వెలిగించటం, నిరుపేదలైన మహిళలను నాయకురాండ్రుగా తీర్చిదిద్ది తిరుగులేని శక్తిగా రూపొందించడం, వేలమంది విద్యావంతులైన నిరుద్యోగులకు స్థిరమైన ఉపాధి కల్పించడం తన ఆశయమని ఈ నేపథ్యంలో గ్రామాలలో చైతన్య సమీక్షలు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొంటూ ఇప్పటివరకు 1660 కిలోమీటర్లు యాత్ర కొనసాగిందని పేర్కొన్నారు. ఈయనతో పాటు విజయశ్రీ, సతీష్,, సుధీర్, శ్రీకాంత్, జానేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విజయ్‌కుమార్

చంద్ర కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల ఆత్మ హత్యకు పాల్పడ్డ సిటీ కేబుల్ జర్నలిస్ట్ కల్లేపల్లి చంద్ర కుటుంబానికి ఈవో పీఆర్డి పీ శైలజ కుమారి ఆధ్వర్యంలో నాగాయలంక గ్రామ కార్యదర్శులు అవనిగడ్డ పంచాయతీరాజ్ డిఇ బండారు వెంకటేశ్వరరావు లు రూ 40 వేల విరాళాలు అవనిగడ్డ ప్రెస్ క్లబ్ సభ్యులకు అందజేశారు. గురు వారం ఈవోపీఆర్డి శైలజ కుమారి కార్యదర్శుల ద్వారా సేకరించిన రూము 30 వేల రూపాయలను ప్రెస్ క్లబ్ కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావు కు అందజేయగా, శుక్రవారం పంచాయతీరాజ్ డిఇ బండారి వెంకటేశ్వరరావు పదివేల రూపాయలు ప్రెస్ క్లబ్ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉద్యోగులు అవనిగడ్డ నాగాయలంక మండలాల్లోని పంచాయతీ కార్యదర్శులు అవనిగడ్డ నాగాయలంక అశ్వరావు పాలెం అవనిగడ్డ నాగాయలంక భావదేవరపల్లి కమ్మనమోల టీ కొత్తపాలెం పంచాయతీ కార్యదర్శులు సచివా లయ ఉద్యోగులు పాల్గొన్నారు.



భోగరాజు పట్టాభి సీతారామయ్య జయంతి


అవనిగడ్డలో...

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : స్వాతంత్ర సమర యోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు, స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య జయంతిని పురస్కరించుకుని మచిలీపట్నం జడ్పీ సెంటర్ వద్ద ఉన్న ఆయన కాంస్య విగ్రహం వద్ద ఆ మహనీయుని స్మరించుకుంటూ పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్, మచిలీపట్నం పార్లమెంట్ జనసేన పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ బండి రామకృష్ణ , మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** స్వాతంత్ర సమరయోధులు, ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకులు, కీర్తిశేషులు పట్టాభి సీతారామయ్య 143వ జయంతిని అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమాలు పట్టాభి చిత్రపటానికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుజాతిలో జన్మించిన అసాధారణ ప్రజ్ఞానిధి భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రధాన పాత్రధారి మహాత్ముడి అంతరంగికుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య అని కొనియాడారు. తెలుగుజాతి వారిని మర్చిపోవడం దురదష్టకరమైన అంశం అని పట్టాభి స్థాపించిన ఒక మహా సంస్థ ఆంధ్రాబ్యాంక్ ఆయన ద్వార దష్టికి తార్కాణంగా నిలిచిన ఒక మహా సంకల్పం అని చెప్పారు. 1923లో మచిలీపట్నంలో ఆయన స్థాపించిన ఆంధ్ర బ్యాంకు మహావక్షమై పెరిగి సాకోప శాఖలతో దేశమంతా విస్తరించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు, బచ్చు రఘునాథ, ప్రసాద్, బం డే రాఘవ, ఘంటసాల రాజమోహన్రావు పాల్గొన్నారు.



అసైన్డ్ లబ్ధిదారుల పేర్లు వెల్లడించాలని వినతి

ప్రజాశక్తి-ఉంగుటూరు : ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అసైన్డ్ లబ్ధిదారుల పేర్లను గ్రామ వార్డు సచివాలయాల బహిరంగ నోటీసులో ఉంచాలని అజ్మీరా వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఎమ్మార్వో వనజాక్షికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను లబ్ధిదారులకు శాశ్వత హక్కు కల్పించే ఉద్దేశంతో 9/77 చట్ట సవరణ చేసింది కానీ ఈ భూముల అన్యాక్రాంతమై అనేకమంది పెత్తందారుల చేతుల్లో ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో వాస్తవ లబ్ధిదారుల పేర్లను గ్రామ వార్డు సచివాలయాల నందు బహిరంగ నోటీసులో ఉంచాలని, ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఈ ఆదేశానుసారం లబ్ధిదారుల పేర్లను గ్రామ వార్డు సచివాలయ బహిరంగ నోటీసులు పెట్టే విధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పిల్లి రాజారావు, మత్తేసు పాల్గొన్నారు.

శతాధిక వృద్ధుడు మృతి



ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం తెలుగు రావుపాలెం గ్రామానికి చెందిన వంద సంవత్సరాలు నిండిన వద్ధుడు మునుపల్లి పెద్ద బాల కోటయ్య (101) శుక్రవారం మృతి చెందాడు. మరణించేవరకు బాల కోటయ్య ఎటువంటి అనారోగ్యం లేకుండా ఆరోగ్యంగా జీవించారు. ఆయన భౌతికకాయానికి గ్రామ సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, మాజీ సర్పంచులు ఆరుంబాక రవి, పైడిపాముల నెహ్రూ తదితర పెద్దలు నివాళులర్పించారు.

ఘనంగా యలవర్తి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - గుడివాడ : మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు 55వ పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు నిర్వహించారు. శుక్రవారం రాజేందర్ నగర్ లోని ఆయన స్వగహంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు వసంతవాడ పెద్ద దుర్గారావు, నెరుసు చింతయ్య, పొట్లూరి కష్ణారావు, శొంఠి రామకష్ణ, తూర్పు కష్ణ డెల్టా మాజీ చైర్మన్ గుత్తా శివరామకష్ణ, భీమేశ్వర స్వామి వారి దేవస్థానం అభివద్ధి కమిటీ చైర్మన్ చందరాల హరి రాంబాబు, మెరుగు మోజేష్, టిడిపి నాయకులు మిక్కిలినేని రమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు యలవర్తి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వడ్డాది రాజేష్ లు యలవర్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు. అనంతరం ఎలవర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బేతవోలులోని శాంతి వద్ధాశ్రమంలో వద్ధులకు చీరలు, పండ్లు, అన్నదానం అలాగే గుడివాడ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము తన అనుచరులతో కలిసి గజమాలతో సత్కరించారు.


యలవర్తిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

26న భవానీ ద్వీపంలో కార్తీక వనభోజన మహోత్సవాలు

ప్రజాశక్తి - భవానీపురం : దేవాదాయ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో భవానీపురంలోని భవానీ ద్వీపంలో కార్తీక వనభోజన మహోత్సవం, శివ పార్వతుల కళ్యాణం నిర్వహించనున్నట్లు పర్యాటక శాఖ కార్యాలయం నుండి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హిందువులకు అతి పవిత్రమైన ఈ కార్తీక మాసంలో ఈ నెల 26న (ఆదివారం) కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఇంతకుముందు ఎన్నడూ లేని రీతిలో విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం వేదపండితుల ఆధ్వర్యంలో 26వ తేదీ ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖామంత్రి ఆర్.కే. రోజా పాల్గొంటారు. కళ్యాణం అనంతరం మహాప్రసాద వితరణ జరుగుతుంది.



భవానీ మాలాధారణలో భవానీలతో ఇఒ రామారావు

జీవనోపాధిని అడ్డుకుంటే ఆత్మహత్యలే శరణ్యం

వస్త్రలత వద్ద హాకర్ల నిరసన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తాము ఏళ్ళ తరబడి వస్త్రలత వద్ద చిరు వ్యాపారాలు నిర్వహించుకుంటూ జీవనోపాధిని సాగిస్తున్నామని, ఇప్పుడు అధికారులు తమను ఉన్నట్టుండి అక్కడినుంచి వెళ్ళిపోవాలంటే ఇక మాకు ఆత్మహత్యలే శరణ్యమని పలువురు చిరు వ్యాపారులు వాపోతున్నారు. ఇక్కడి నుండి రేపటి కల్లా తమ చిరు వ్యాపారాలు తీసేసి వెళ్ళిపోవాలని నగరపాలక సంస్థ, ట్రాఫిక్ పోలీసుల బెదిరింపులకు భయపడి శుక్రవారం వస్త్రలత వద్ద చిరువ్యాపారాలు చేసుకుంటున్న హాకర్లు నిరసనకు దిగారు. 50 ఏళ్ల నుండి వస్త్రలతను ఆనుకుని చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పలువురు చిరువ్యాపారం చేసుకునే అక్కడి హాకర్లు ఆందోళన వ్యక్తంచేశారు. నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు కలిసి తమ షాపులను తొలగించాలని ఆదేశాల ఇవ్వటం సరికాదని, చిరు వ్యాపారస్తులు అధికారుల వ్యవహారంపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమోసాలు, జిలేబిలు, అమ్ముకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకుంటుంటే అకస్మాత్తుగా అధికారులు తమ షాపులు ఖాళీ చేయాలని దౌర్జన్యానికి పాల్పడుతున్నారంటూ హాకర్లు రోడ్డెక్కారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే జోక్యం చేసుకొని తమకు అండగా నిలవాలని కోరుతున్నారు. ఈ ఆందోళనలో హాకర్స్ పోలవరపు శివ, పోలవరపు కనకలక్ష్మీ, సి.హెచ్.నాగరాజు, పి.ప్రసాద్, జి. శ్రీనివాస్, ఆశిష్ రాయ్ , అనిల్, షరీఫ్, పి. అంజమ్మ, పి.జానకి తదితరులు పాల్గొన్నారు.



వస్త్రలత వద్ద చిరు వ్యాపారం చేసుకునే హాకర్లు తమకు న్యాయం చేయాలని నిరసన

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కె.వి. ఐరన్ యార్డ్ ఫీడర్ లైన్ల మరమత్తుల్లో భాగంగా ఈనెల 25వ తేదీ శనివారం ఉదయం 8.00 గంటల నుండి గం. 11.00లు (మూడు గంటల) పాటు కరెంట్ ఆఫీస్ ఎదురు పాత యం.ఐ.జి బ్లాకులు, ఎల్.ఐ. జి బ్లాకులు, ఐరన్ యార్డ్, రిలయన్స్ పక్కన పడమటవారి వీధి వరకు విద్యుత్ నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, విజయవాడ టౌన్, బి.వి.సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగ దారులు గమనించి సహకరించాలని కోరారు.

కబేళా విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 11 కె.వి లలితానగర్ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా ఈనెల 25వ తేదీ శనివారం ఉదయం 8 గంటల నుండి 10గంటల వరకు లలితా నగర్, నూరి మసీద్ రోడ్డు, రైతు బజారు రోడ్డు, రేపాకు వారి వీధి, టెలిఫోన్ కాలనీ, పోలీస్ కాలనీ, నేతాజీ స్కూల్ రోడ్డు తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని కార్యనిర్వాహక ఇంజనీర్, విజయవాడ టౌన్ బి. వి. సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహకంచాలని విజ్ఞప్తి చేశారు.

సుబ్బారావుకు ఎంపి కేశినేని పరామర్శ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇటీవల అస్వస్థతకు గురై హైదరాబాద్‌లో గుండెకి సంబంధించిన శస్త్ర చికిత్సను చేయించుకుని విజయవాడ చేరుకున్న రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి ధనేకుల వెంకట సుబ్బారావును ఆయన ఇంట్లో విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్, టిడిపి పశ్చిమ నాయకులు ఎంఎస్.బేగ్ శుక్రవారం పరామర్శించారు. ఎంపీ కేశినేని ఈ సందర్భంగా సుబ్బారావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ పరామర్శలో టిడిపి డివిజన్ అధ్యక్షులు సందక సురేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి పెద్దిన శ్యాంసుందర్, లక్కు శాంతి, ధనేకుల హరికష్ణ, బడేషా, మహిళ విభాగ అధ్యక్షురాలు సుకాశి సరిత, మైనార్టీ విభాగాల అధ్యక్షులు షేక్ హబీబ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రామారావు, డివిజన్ అధ్యక్షులు, వడ్డాది రమణ, సురభి బాలు, శివశర్మ, నీలం మనోజ్ బాబు, తమ్మిన శేఖర్, షేక్ తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



సుబ్బారావును పరామర్శిస్తున్న ఎంపీ కేశినేని శ్రీనివాస్

రెండో రోజూ మాలధారణలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను శుక్రవారం పలువురు భవానీలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మండలదీక్షా ధారణలో రెండోరోజు సందర్భంగా పలువురు యాత్రికులు అమ్మవారిని దర్శించుకొని భవానీ దీక్షలు స్వీకరించారు. శుక్రవారం సందర్భంగా అమ్మవారి దర్శనార్థం ఆలయానికి యాత్రికులు విశేషంగా విచ్చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లును ఆలయ కార్యనిర్వాహణాధికారి కెఎస్ రామరావు పర్యవేక్షించారు. క్యూ లైన్‌లు, టికెట్ చెకింగ్ పాయింట్లు తదితరములు పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మ 12 గంటల వరకు సహస్రలింగార్చన సేవ నిర్వహించారు. ఈ నెల 14 నుండి డిసెంబర్ 12 వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సహస్ర లింగార్చన సేవ (ఒక రోజుకు రూ.500లు టిక్కెట్, నెలకు రూ.5116 లు), సాయంత్రం 6.30 గంటలకు ఊంజల్ సేవ (రూ.50 లు) ఆర్జిత సేవలుగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఇతర ఆర్జిత సేవా టికెట్లు దేవస్థానం యొక్క వెబ్‌సైట్ నందు కానీ, దేవస్థానం కౌంటర్‌లో కానీ చెల్లించవచ్చన్నారు.

27, 28 తేదీల్లో విజయవాడలో మహాధర్నా

ప్రజాశక్తి-విజయవాడ : ఈ నెల 27, 28 తేదీల్లో జరుగుతున్న కార్మిక, కర్షక మహా ధర్నాలో పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని తూర్పు సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కార్యదర్శి బి రూబెన్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక పిఎన్ బస్‌స్టేషన్ ఆటో స్టాండ్ వద్ద మహాధర్నా విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశం, కరపత్రాల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా రూబెన్‌కుమార్ మాట్లాడుతూ...ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జరుగుతున్న కార్మిక, కర్షక మహాధర్నాలో ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో కార్మికులు, కర్షకులు, కౌలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని అన్నారు. ఆటో కార్మికులు హక్కులు పరిష్కారం కోసం జరుగుతున్న మహాధర్నాలో సిటీలోని ఆటో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఆటో కార్మికుల సమస్యలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయని ఇటువంటి తరుణంలో పోరాడి సాధించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి. భాస్కరరావు, పి రామకృష్ణ, ఎన్.రాఘవ, చిన్న, అంజయ్య, వెంకన్న దుర్గాప్రసాద్, శ్రీను, మహేష్ తదితర కార్మికులు పాల్గొన్నారు.

వత్సవాయి : నవంబర్ 27 28వ తేదీలలో విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం నాయకులు హనుమంతరావు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగాన్ని అడ్డగోలుగా ప్రైవేటుపరం చేస్తుందని ఈ విధానాలకు వ్యతిరేకంగా చేస్తున్న ధర్నాలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



విజయవాడలో కరపత్రాలు చూపుతున్న ఆటో వర్కర్స్



ధర్నాలో పాల్గొన్న జనసేన నాయకులు మహేష్ తదితరులు

ఫుడ్‌కోర్టుకు వ్యతిరేకంగా జనసేన ధర్నా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ నగరంలో ఫుడ్ కోర్టుల మాఫియా నడుస్తోం దని జనసేన నగర అధ్యక్షులు పోతిన మహేష్ ఆరోపించారు. శుక్రవారం పంజా సెంటర్‌లో ఫుడ్ కోర్టు ఏర్పాటుకు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ నగరంలో అనధికారంగా ఎక్కడపడితే అక్కడ ఫుడ్‌కోర్టులు ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. వైసిపిలోని కొంతమంది నాయకుల కోసం పశ్చిమ నియోజకవర్గంలోని చిరు వ్యాపారుల జీవితాలు అన్యాయమైపోవాలా?అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆటో స్టాండ్, పాత బట్టలు అమ్ముకునేవారు, పార్కింగ్, ఇలా అనేక మంది బ్రతుకులను చిన్నాభిన్నం చేసే ఈ పంజా సెంటర్ ఫుడ్‌కోర్ట్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మాకు వున్న సమాచారం ప్రకారం ఇందిరాగాంధీ స్టేడియం వద్ద ఉన్న ఫుడ్‌కోర్ట్‌కి మాత్రమే వియంసి అనుమతులు ఉన్నాయని, మిగతా చోట్ల ఉన్న ఫుడ్ కోర్ట్సులకు విఎంసి పూర్తి అనుమతులు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమి గోవింద్ దుర్గాప్రసాద్, సత్యనారాయణ,శ్రీను దుర్గారావు, రవి, చిన్న, పైడి, సమీర్, మొబీనా, సాల్మ, పాల్గొన్నారు.

మహిళలపై హింస తగ్గాలంటే

వ్యవస్థలు సక్రమంగా పనిచేయాలి

సదస్సులో సామాజిక వేత్త పి.ఎ.దేవి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మహిళలపై హింస తగ్గాలంటే వ్యవస్థలు సక్రమంగా పనిచేయాలని, చట్టాలు ఉన్నాయని కాని వాటి అమలుకు పర్యవేక్షణ లేదని, సామాజిక వేత్త పి.ఎ. దేవీ అన్నారు. సేఫ్ (స్టెప్ ఎహెడ్ ఫర్ ఈక్వాలిటీ) ఆధ్వర్యంలో మహిళలపై జరిగే హింసకు వ్యతిరేకంగా అందరూ ఐక్యం కావాలన్న అంతర్జాతీయ పిలుపులో భాగంగా ఎం.జి.రోడ్డులోని నలంద డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి.ఎ. దేవీ మాట్లాడుతూ మహిళల హింసపై ప్రభుత్వాలు వ్యవస్థీకృతంగా ఏమి చేయాలి, సమాజం బాధ్యత, ప్రజల బాధ్యత ఎంత అన్నది నిక్కచ్చిగా తేల్చాలన్నారు. నేడు మహిళా హింసను అరికట్టేందుకు ఎన్నో చట్టాలు ఉన్నాయని కాని అవి సమర్థవంతంగా అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా 110 కోట్ల మందికిపైగా మహిళలు ఎక్కడో ఒకచోట హింసకు పాల్పడుతున్నారని అన్నారు. గృహ హింస, లైంగిక హింస, పని ప్రదేశాలలో హింస ఇలా అనేక చోట్ల మహిళలు వేధింపులకు గురవుతున్నా, చట్టాల అమలు ఎంతవరకు జరుగుతుందనేది పెద్ద ప్రశ్నగా ఉందన్నారు. మీడియా ప్రభుత్వాలను ప్రశ్నించకుండా మమిళా సంఘాలు ఏమి చేస్తున్నాయని ప్రశ్నించడం ఎంతవరకు సబబు అని అన్నారు. మహిళలపై జరిగే దాడులను అందరం కలసి ఐక్యంగా ఎదుర్కోవాలనే ఉద్దేశంతో అంతర్జాతీయంగా ఇచ్చిన పిలుపులో భాగంగా రెండు వారాల పాటు మహిళా చట్టాలు, హింసపై ఏవిధంగా పోరాటాలు చేయాలనే దానిపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన సేఫ్ కన్వీనర్ జి.జ్యోత్స్న, నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనూరాధ మాట్లాడుతూ మహిళలకు సంబంధించి వారి సమస్యలను గురించి తెలియచేసేందుకు సేఫ్ సంస్థ ఆధ్వర్యంలో తమ కళాశాలలో మంచి సెమినార్ ఏర్పాటుచేసి నందుకు దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేఫ్ సభ్యులు ఉషారాణి, పలువురు ప్రముఖులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సామాజిక వేత్త పి.ఎ.దేవి



సదస్సుకు హాజరైన విద్యార్థులు

8 నుంచి నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలి

- అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రమాదేవి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 8 నుండి జరిగే నిరవధిక సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరుతూ మచిలీపట్నం సిడిపిఓ కార్యాలయం వద్ద శుక్రవారం ఎదురుగా ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు. ఈ ధర్నాను ఉద్దేశించి కష్ణాజిల్లా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ. రమాదేవి మాట్లాడుతూ దేశంలో మాత మరణాలు, శిసుమరణాలు తగ్గించడానికి, పోషక ఆహారాన్ని అందించటానికి, పిల్లల సమగ్ర అభివద్ధి పథకం ఐసిడిఎస్ మంచి కషి చేస్తుంది అన్నారు. ధరల విపరీతంగా పెరుగుతున్నప్పటికీ అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు .కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పిల్లల అభివద్ధి పథకానికి ఐసిడిఎస్ తగిన నిధులు కేటాయించ నందున మనదేశంలో ఇంకా పోషకాహార లోపం కొనసాగుతుందన్నారు. ఇలాంటి తప్పని పరిస్థితిలో అంగనవాడి రంగంలో ఉన్న అన్ని యూనియన్లు ఐక్యంగా ఐసిడిఎస్ బలోపేతం కోసం అంగన్వాడీ సమస్యలు పరిష్కారం కోసం డిసెంబర్ 8 నుండి సమ్మె కు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ప్రాజెక్టు కార్యదర్శి రజీనా రాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య కారణంగా మహిళలు పిల్లలు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. అంగన్వాడీలకు పదవి విరమణ పథకాలను అమలు చేయమన్న సుప్రీంకోర్టు తీర్పును కూడా రాష్ట్ర ప్రభుత్వం ఖాతర చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు నాంచారమ్మ అంగన్వాడి సెక్టార్ లీడర్స్ కే అంజలి,గిరిజా కుమారి, సీతారత్నం, రత్నం, సుజాత, సౌజన్య, విజయశ్రీ, సిఐటియు జిల్లా ట్రెజరర్ బి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులు ఎం పోలినాయుడు, మచిలీపట్నం మండల కార్యదర్శి సిహెచ్ జయరావు పాల్గొన్నారు.


ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-మొవ్వ : 18 సంవత్సరాలు నిండిన యువత ప్రొస్పెక్టివ్ ఓటర్ గా నమోదు చేసుకోవచ్చని పామర్రు నియోజకవర్గ అసిస్టెంట్ ఎలక్ట్రోల్ అధికారిగానున్న తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ పేర్కొన్నారు. వారికి 18 సంవత్సరాల నుండి వెంటనే క్వాలిఫై డేటు నందు ఎలక్ట్రోరల్ రోల్ చేర్చబడతారని వివరించారు. అప్పటినుంచిఓటు హక్కు వినియోగించుకోవడానికి అర్హత సాధిస్తారని యువతకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా శుక్రవారం మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులతో మొవ్వ పురవీధులలో కొత్త ఓటర్ గా చేరటానికి, ఓటు హక్కు వినియోగంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఎస్ మాధవి, అధ్యాపక బందం, వీఆర్వో జి. రాజేంద్ర ఫణి కుమార్ పాల్గొన్నారు.

మహిళలు ఉన్నతంగా ఎదగాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మారుతున్న కాలాను గుణంగా ప్రతి ఒక్క మహిళ చదువుకుని సమాజంలో ఉన్నతంగా ఎదగాలని బందరు ఆర్డిఓ ఎం వాణి అన్నారు. స్థానిక పరాసుపేట సెంటర్లో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న ఉచిత బాలికల హాస్టల్‌లో లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సేవా కార్యక్రమంలో అర్.డి. ఒ. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో వాణి మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో ఉండాలని, చదువుకొని ఎదగాలని అన్నారు. ప్రభుత్వపరంగా మహిళల కోసం అన్ని రకాల సదుపాయాలు అందు బాటులో ఉన్నాయన్నారు. నేటి సమాజ పరిస్థితులు దష్ట్యా మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. మానవత సహాయ సంస్థ తల్లి తండ్రి లేని అనాధ ఆడపిల్లలను అక్కున చేర్చుకుని సొంత నిధులతో వారి నీ చదివించి యోగక్షేమాలు చూడటం ఆదర్శప్రాయం అని




కొనియాడారు. స్టార్ కాలేజీ ఫౌండర్ డైరెక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన విద్యాపరమైన సహాయాన్ని అందిస్తానని తెలియజేశారు. మానవతా సంస్థ అధ్యక్షులు సాయి ప్రసాద్, తొమ్మిదో వార్డు కార్పొరేటర్ వాణి, 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఉల్లి రంగారావు మరియు సంస్థ సభ్యులు, లంకిశెట్టి నాగ రామకష్ణ, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

కస్టోడియన్ అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు విషయములో కష్టోడియన్ అధికారులు భాధ్యతతో వ్యవహరించాలని మండల తహశీల్దార్ కె గోపాలకష్ణ అన్నారు. మండల పరిధిలోని కష్టోడియన్ అధికారుల సమావేశాన్ని శు క్రవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ కష్టోడియన్ అధికారులు జిల్లా అధికారులు పేర్కొన్న సూచనలను ఎప్పటికప్పుడు పాటించాలని అన్నారు. అదే విధంగా కష్టోడియన్ అధికారి పేరు, సెల్ నెంబరు తదితర వివరములతో బ్యానరును వారికి కేటాయించిన రైస్ మిల్లు వద్ద ఏర్పాటు చేయాలని తెలిపారు.

27,28 తేదీల్లో మహా ధర్నాను జయప్రదం చేయాలి


గన్నవరంలో...


బంటుమిల్లిలో..


కోడూరులో...

ప్రజాశక్తి-గన్నవరం : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 27,28 తేదీలలో విజయవాడ జింఖానా గ్రౌండ్ లో జరిగే మహా ధర్నాలో రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. శు క్రవారం గన్నవరంలోని సి.పి.ఐ కార్యాలయంలో రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి గన్నవరం శాఖ కార్యవర్గ సమావేశం జిల్లా రైతు సంఘ అధ్యక్షులు ముక్కామల ఉమామహేశ్వరరావు అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సమావేశంలో వివిధ రైతు సంఘాల, ప్రజా సంఘాల, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధత వలన కేంద్రం తీసుకువచ్చిన కష్ణా జలాల పునఃపంపిణీ గజెట్ అమలయితే శ్రీశైలం ఎగువ భాగాన తెలంగాణ ప్రభుత్వం 255 టీఎంసీలు తో అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులు సక్రమ ప్రాజెక్టులుగా మారితే, శ్రీశైలం దిగువ భాగాన నాగార్జునసాగర్, కష్ణా డెల్టా,ఎస్.ఆర్.బీ.సీ కింద ఉన్న మొత్తం 30 లక్షల ఎకరాలకు చుక్క నీరు రాక బీడుగా మారిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తీవ్ర పరిస్థితుల దష్యా కేంద్రం తేచ్చిన ఈ గజెట్ ను రద్దు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు, సిపిఐ నాయకులు పెద్ది వెంకటరత్నం, కే.ఆర్.సీ జోషి, పెద్ది వాసుదేవరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి దొంతు చిన్న, గన్నవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు సూరగాని సాంబశివరావు, మిరపా నాగేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, టిడిపి, సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోడూరు : కేంద్ర బి.జె.పి. ప్రభుత్వ కర్షక, కార్మిక, సామాన్య ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబరు 27, 28న విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీ శెట్టి నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం కోడూరు ఇండోర్ స్టేడియం వద్ద కోడూరు మండలం రైతు సంఘ నాయకులతో కలిపి ధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులకు 75 శాతం రాయితీపై నాణ్యమైన మినుము, పెసర విత్తనాలు అందించాలని, రైతులు వద్ద ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యానికి కాటా కూలి, తోలక ఖర్చులు ప్రభుత్వమే భరించాలని, పాలకాయతిప్ప, ఉల్లిపాలెం అవుట్ ఫాల్స్ స్లూయిస్ నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆవుల బసవయ్య, రేపల్లె యోగ ప్రకాష్, చెక్కా వెంకటేశ్వరరావు, జొన్నలగడ్డ రాజగోపాలరావు, మెండు వెంకట కష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బంటుమిల్లి : కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల ముందుకు తీసుకొస్తూ ఈనెల 27, 28వ తేదీల్లో నిర్వహించే ధర్నాలను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి మాజీటి శివ శ్రీనివాసరావు అన్నారు. మహా ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ బంటుమిల్లిలో వివిధ కార్మిక సంఘాలు కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులు గా తీసుకొచ్చిందని దీని మూలంగా కార్మికులు హక్కులు రోడ్డునపడతాయన్నారు. ప్రతి ఒక్క కార్మికుడుఈ ధర్నాలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రవాణా, సివిల్ సప్లై, ముఠా కార్మికులు పాల్గొన్నారు.

ఉత్తమ పర్యాటక గ్రామాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : పర్యాటక మంత్రిత్వ శాఖ 2024 సంవత్సరానికి ఉత్తమ గ్రామ పర్యాటక రంగాలకు సంబందించి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కష్ణా జిల్లా పర్యాటక, సాంస్కతిక శాఖ అదికారి ఆర్. అరుణ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. వారసత్వ పర్యాటకం, వ్యవసాయ పర్యాటకం, కళాఖండాలు, బాధ్యతాయుత పర్యాటకం, శక్తివంతమై న గ్రామాలు, కమ్యూనిటీ ఆధారితం, వెల్నెస్ రంగాలకు సంబంధించిన రంగాల వారు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. www. rural.tourism.gov.in వెబ్ సైట్లో ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఇందులో ఎంపికైన బెస్ట్ రూరల్ టూరిజం గ్రామాలకు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో పురష్కారాలు అందజేస్తార న్నారు. మరిన్ని వివరాలకు 6309942079. 8332851831 నంబర్లను సంప్రదించా లన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-ఘంటసాల : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు అన్నారు. గురువారం ఘంటసాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం దళారీల వ్యవస్థను నిర్మూలించేలా పారదర్శకంగా రైతుల నుంచి నాణ్యతా ప్రమాణాలకనుగుణంగా ఉన్న ధాన్యం కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. గ్రేడ్-ఏ రకంను రూ.2203 (క్వింటాలు) చొప్పున రైతు భరోసా కేంద్రాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు తుమ్మల మురళీకష్ణ, సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, మండల వ్యవసాయాధికారి కె.మురళీకష్ణ, తహసీల్దార్ బి.రామానాయక్, రైతులు, వీఏఏలు రేవతి, సత్యదేవ్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.


గుంతలో నుంచి బస్సును నెడుతున్న ప్రజలు

రోడ్లు అధ్వానం... ప్రయాణీకులకు నరకం...

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల శివారు చింతకోళ్ళ గ్రామానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు గురువారం రాత్రి మందపాకల చింత కోళ్ళ గ్రామాల మధ్య రోడ్డుపై దిగిపోయింది. రహదారి పూర్తి అధ్వానంగా ఉండ టంతో ఎదురు వస్తున్న వాహనాన్ని తప్పించబోయే క్రమంలో ఆర్టీసీ బస్సు దిగిపోయినట్లు స్థానికులు తెలిపారు. శుక్రవారం జెసిపి గ్రామస్తుల సహాయంతో దిగిపోయిన బస్సును గుంట నుంచి బయటకు లాగారు. దీని కారణంగా శు క్రవారం ఉదయం చింత కోళ్ళ గ్రామం నుంచి మందపాకల కోడూరు పాఠశాలలకు వెళ్ళు విద్యార్థులకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభు త్వం వారు స్పందించి రహదారిని పునరుద్ధరించాలని చింతకోళ్ళ గ్రామస్తులు






సంతకాల సేకరణలో అంద్ర మాల్యాద్రి తదితరులు

4న చలో ఢిల్లీకి దళితులు వేలాదిగా కదలిరండి

కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి

ప్రజాశక్తి - విజయవాడ : డిసెంబర్ 4న చలో ఢిల్లీకి వేలాదిగా దళిత, గిరిజన, రైతు, వ్యవసాయ కార్మికులు, ఉద్యోగ, కార్మికులు తరలి రావాలని కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి పిలుపునిచ్చారు. విజయవాడ సింగ్‌నగర్ ప్రకాష్ నగర్ సెంటర్ కార్మిక అడ్డాలో రాష్ట్రపతికి సమర్పించే వినతిపత్రంపై సంతకాల సేకరణ నిర్వహించారు. కెవిపిఎస్ విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యాన చేపట్టిన ఈ కార్యక్రమంలో యువతీ యువకులు, స్థానిక పెద్దలు, మహిళలు, కెవిపిఎస్ నాయకులు చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాల్యాద్రి మాట్లాడుతూ దళిత సమస్యల పరిష్కారానికి రూపొందించిన డిమాండ్లను వివరించారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు జి అరుణ, నాయకులు కటారి సతీష్, వి.మహేష్, సురేష్, వి శ్రీను, అనూష తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు నేత వెంకటేశ్వరరావుకు పితృ వియోగం



ప్రజాశక్తి - విజయవాడ : సిఐటియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటేశ్వరరావుకు శుక్రవారం పితృవియోగం కలిగింది. వెంకటేశ్వరరావు తండ్రి శేషారావు (72) అనారోగ్యంతో ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఎర్రంపల్లిలోని స్వగృహంలో కన్నుమూశారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. కుమారుడు వెంకటేశ్వరరావు, కోడలు కమల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా, పూర్తికాలం కార్యకర్తలుగా పనిచేస్తున్నారు. శేషారావు మృతి పట్ల సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్ శ్రీనివాస్, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కష్ణ, సీనియర్ నాయకులు బి.ఆర్.తులసీరావు సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. శేషారావు మదు స్వభావి అని వారు పేర్కొన్నారు.

'డయల్ యువర్ పోలీస్ కమిషనర్'కు 12 ఫిర్యాదులు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి శుక్రవారం 'డయల్ యువర్ పోలీస్ కమిషనర్' కార్యక్రమం నిర్వహించారు. ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా ఉదయం 11 నుంచి 12 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 12 ఫిర్యాదులను స్వీకరించారు. 0866-2490613 నెంబర్‌కు ప్రజలు తమ సమస్యలను నేరుగా ఆయనకు వివరించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఒలతో, ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు.



పాలనలో మార్పులు దేశానికే ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

దళితులు, బీసీలను ఎంత చిన్నచూపు చూశారో రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, జగ్గయ్యపేట నియోజకవర్గంలో సామినేని ఉదయభాను గెలిపించాలని కోరారు. బాపట్ల ఎంపి నందిగం సురేష్ మాట్లాడుతూ సామాజిక సాధికార బస్సుయాత్ర పెడితే ప్రతిపక్ష నాయకులకు నిద్ర పట్టడం లేదన్నారు. మహిళలకు 50 శాతం ప్రాధాన్యత ఇచ్చిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో 21 నియోజకవర్గాల ఇన్చార్జి, రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, జడ్పీ చైర్మన్ ఉప్పల హారిక, నందిగామ, తిరువూరు, మైలవరం, పెనమలూరు ఎంఎల్‌ఎలు మొండితోక జగన్మోహన్ రావు, కొక్కిలిగడ్డ రక్షణనిది, వసంత కష్ణ ప్రసాద్, కొలుసు పార్థసారథి, ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్ బాషా, పట్టణ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, సామినేని విమలా భాను, వైసిపి నాయకులు తన్నీరు నాగేశ్వరరావు, వేల్పుల రవికుమార్, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, ఆఫీసున్నీసా, సంపతి విజిత, మండల శ్రీనివాస్ గౌడ్, బద్దు నాయక్, సామినేని వెంకట కష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని వివరించేందుకే బస్సు యాత్ర

రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేశారనేది ప్రజలకు వివరించేందుకే సామాజిక సాధికార బస్సు యాత్ర చేపట్టినట్లు వైసిపి 21 నియోజకవర్గాల ఇన్చార్జి, రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభానుతో కలిసి ఆయన పట్టణంలోని ఎస్జీఎస్ కళాశాలలో పీజీ బ్లాక్‌లో శుక్రవారం సామాజిక సాధికార బస్సు యాత్ర సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలు రాష్ట్రంలో 70 శాతం మంది ఉన్నారని, ఈ వర్గాలను సామాజికంగా, ఆర్థికంగా అభివద్ధి చేసేందుకు రూ.1.65 లక్షల కోట్లను ఖర్చుపెట్టినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసిపికి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. గత నాలుగున్నరేళ్లలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాసిన విధంగా జగన్ పాలన కొనసాగిందన్నారు. రాష్ట్రంలో 156 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి ఆ కార్పొరేషన్లకు చైర్మన్‌లను, డైరెక్టర్లను నియమించి పరిపాలన కొనసాగించారన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఉదయభాను సైతం గడపగడపకు మన ప్రభుత్వంతో ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించారన్నారు. సిఎం జగన్...సచివాలయ వ్యవస్థతో ప్రజల ముందుకే పాలనను తీసుకొచ్చారని, పేద ప్రజలకు పార్టీ, కులం, మతంతో సంబంధం లేకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వేల్పుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న అయోధ్య రామిరెడ్డి

యాంటీబయోటిక్స్ విచ్చలవిడి వినియోగంతో ముప్పు

అవగాహన వారోత్సవాల్లో కలెక్టర్ ఎస్.డిల్లీరావు



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : వివిధ వ్యాధికారక సూక్ష్మజీవులను సంహరించే యాంటీబయోటిక్స్ ఔషధాలను అవగాహన లేకుండా విచ్చలవిడిగా ఉపయోగించడం వల్ల కలిగే అనర్థాలు పెను ముప్పునకు దారితీస్తాయని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. అందువల్ల అవసరం మేరకు వైద్యుల సూచనలకు అనుగుణంగా మాత్రమే యాంటీబయోటిక్స్‌ను ఉపయోగించుకోవాలని సూచించారు. నవంబర్ 18-24 వరకు ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) అవగాహన వారోత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక పాత సర్వజన ఆసుపత్రిలో కలెక్టర్ డిల్లీరావు.. వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ప్రత్యేక అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పది సంవత్సరాల కిందట కనుగొన్న ఔషధం ఇప్పుడు సరిగా పనిచేయడం లేదంటే అందుకు కారణం వాటిని తెలివిగా ఉపయోగించులేకపోవడమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థులు.. "చేతులను శుభ్రంగా ఉంచుకోండి.. వ్యాధికారక క్రిములకు అడ్డుకట్ట వేయండి...భద్రతే నీ జీవితానికి నేస్తం.. అది లేకుంటే జీవితం అస్తవ్యస్తంబీ మితిమీరి మందులు వాడొద్దు.. ఆరోగ్యాన్ని నాశనం చేసుకోవద్దు.." అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు చేతుల పరిశుభ్రత, ఆరోగ్యకర అలవాట్లపై పాడిన పాటలు, చేసిన నత్యాలు అలరించాయి. ఈకార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.డి.వెంకటేష్, డీసీహెచ్‌ఎస్ డా. బీసీకే నాయక్, స్టేట్ నోడల్ ఆఫీసర్ డా. మోహన్‌కష్ణ, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. ఇందుమతి, వైద్య ఆరోగ్య అధికారులు డా. అమత, డా. నవీన్, డా. మాధవి, డా. మోతీబాబు, డా. సమీర, క్వాలిటీ కంట్రోల్ ప్రతినిధి షీబా పాల్గొన్నారు.

టిడిపి, జనసేన నేతల పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ : 30వ డివిజన్ దేవినగర్‌లో తెలుగుదేశం మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరావు, జనసేన సెంట్రల్ సమన్వయ కమిటీ ఇన్చార్జ్ బొలిశెట్టి వంశీకష్ణ శుక్రవారం పర్యటించారు. డివిజన్లోని ప్రతి ఇంటికి "భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం ద్వారా వెళ్లి, ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. జనసేన, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు కలిగే మంచి గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నల్లారి సాయి నాగు తదితరులు పాల్గొన్నారు

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి కౌన్సెలింగ్

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని ముఖ్యమైన ప్రదేశాలలో మోటారు వాహన చట్టం ఉల్లంఘనలపై గురువారం స్పెషల్ డ్రైవ్‌లను నిర్వహించారు. ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారిపై 37 కేసులు నమోదు చేశారు. ఈ వాహనదారులకు శుక్రవారం ట్రాఫిక్ సిఐ కె.మహేంద్ర వ్యాస్ కాంప్లెక్స్‌లోని ట్రాఫిక్ కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇచ్చి ప్రతిజ్ఞ చేయించారు.

డిఆర్‌ఎంకు ఎంపి కేశినేని అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ : ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) నుంచి అత్యున్నతంగా భావించే ప్లాటినం రేటింగ్‌ను విజయవాడ రైల్వే డివిజన్ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర పాటిల్‌ను, రైల్వే సిబ్బందిని విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్(నాని) అభినందించారు. తన శుభాకాంక్షలు లేఖను లైజనింగ్ ఆఫీసర్ మోహనరావు ద్వారా డిఆర్‌ఎంకు అందజేసి పుష్ప గుచ్ఛం, దుశ్శాలువతో సత్కరించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఎంపి ఆకాంక్షించారు.

ప్రజాశక్తి

జిల్లా వార్తలు 7

శనివారం 25 నవంబర్ 2023

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

- 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ'లో యార్లగడ్డ



ఉంగుటూరు మండలంలో..



పమిడిముక్కల మండలంలో..

ప్రజాశక్తి-ఉంగుటూరు : తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివద్ధి సాధ్యమవుతుందని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం వెంకట్రావు తన అనుచర గణంతో ఉంగుటూరు మండలంలోని వెన్నూతల నాగవరప్పాడు తుట్టగుంట ఎలుకపాడు గ్రామాలలో గ్రామ కమిటీ సభ్యులను కలిసి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు ఆరుమళ్ళ వెంకట కష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో మాట్లాడిన వెంకట్రావ్ తెలుగు దేశంపార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివద్ధి చెందుతుందని అందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు సవివరంగా వివరించాలని కోరారు. ఈ సందర్భంగా వెల్దిపాడు పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు నెక్కల పూడి వెంకట రాజమన్నార్. ఉంగుటూరు పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు సలిమిడి నాగేందర్ రెడ్డి, తుట్టగుంట వైసీపీ కన్వీనర్ సలిమిడి సీతారామిరెడ్డి వెంకట్రావు సమక్షంలో పసుపు కండువా కప్పుకుని తెలుగు దేశంపార్టీ తీర్థం పుచ్చు కున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పురి సాయి కళ్యాణి, మండల మహిళా అధ్యక్షురాలు మండవ రమ్య, నాగవరప్పాడు వెల్దిపాడు గ్రామాలకు సంబంధించిన పరిటాల విష్ణు, వెంకయ్య, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు పాతూరి రాజకుమార్, షణ్ముఖ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని మర్రివాడ గ్రామంలో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం టిడిపి ప్రకటించిన మేనిఫెస్టును ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మర్రివాడ గ్రామ సర్పంచ్ ఒంపుకడవల ఫ్రాన్సిస్, ఎర్రగడ్డ రాజేంద్రప్రసాద్, విజయలక్ష్మీ, నేరుగా ఇందిరా, గుండె రమేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** కంకిపాడులో టిడిపి నాయకులు తుమ్మలపల్లి హరికష్ణ శుక్రవారం బాబు స్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. యూనిట్ ఇంచార్జ్ పులి శ్రీనివాసరావు, బూత్ కన్వీనర్ కొండా నాగేశ్వరరావు, గోగినేని వెంకటరమణ ,పాల్గొన్నారు.



మట్టి ఖర్చులకు నగదు అందజేత

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలోని కూచిపూడి గ్రామపంచాయతీ పరిధిలో పక్షుల తోటలో గుండెపోటుతో మృతి చెందిన యజమాని కుటుంబ సభ్యులకు వైయస్సార్ బీమా పథకం లో భాగంగా మట్టి ఖర్చులకు పదివేల రూపాయలను శుక్రవారం అందజేశారు. మట్టా సురేష్ గుండెపోటుతో మరణించగా నామిని అయిన అతని భార్య శైలజకుగ్రామ సచివాలయ కన్వీనర్లు కొల్లూరి వెంకట శ్రీనివాసరావు, మద్దాల కామేశ్వరరావు, వైయస్ఆర్సీపీ నాయకుడు కాటూరి శ్రీకాంత్ లు పదివేల రూపాయలను అంద జేశారు. సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంటు ఈ ఉమామహేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-పెదపారుపూడి : రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం విక్రయాలు జరపాలని తాసిల్దార్ వి నాగభూషణం రైతులకు సూచించారు. మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగభూషణం రైతుల దగ్గర నుండి తీసుకున్న శాంపిల్స్ లో తేమ శాతం 17 ఉంటే ప్రభుత్వ గిట్టుబాటు ధర లభిస్తుంది అన్నారు. క్వింటాకు గ్రేడ్ 1 రకం 2,203 రూపాయలు, కామన్ రకం 2183 రూపాయిలు ప్రభుత్వం రైతులకు అందిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రంలో ఉండే సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఏ సమయంలో రైతు వచ్చిన రైతు దగ్గర నుండి ధాన్యం కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కొనుగోలు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు .



ప్రతిఒక్కరూ ఎవల్యూషన్ డేను జరుపుకోవాలి

ప్రజాశక్తి - గుడివాడ : ప్రతిఒక్కరు ఎవల్యూషన్ డే ను తప్పక జరుపుకోవాలని ఏఎన్ఆర్ కళాశాల రిటైర్డ్ లెక్చరర్ గాంధీ అన్నారు. గుడివాడ సుందరయ్య భవనంలో శుక్రవారం ఎవల్యూషన్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ చార్లెస్ డార్విన్ ని స్మరిస్తూ నవంబర్ 24న ఎవల్యూషన్ డే గా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. దీనికి ముఖ్య కారణం 1959వ సంవత్సరంలో బ్రిటిష్ ఎన్విరాన్మెంట్ లిస్ట్ చార్లెస్ డార్విన్ రచించిన ది ఓరిజిన్ ఆఫ్ స్పీసీస్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించిన రోజుగా పరిగణించబడిందన్నారు. ఈ పుస్తకంలో మానవ జీవన పరిణామ క్రమం అలాగే జంతువుల పరిణామక్రమాన్ని దశల వారీగా సహజ సిద్ధమైన పద్ధతిలో తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పుస్తకం విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాల్లో ఉండేది కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న నిరంకుశ తత్వాన్ని మత ఉన్మాదాన్ని విద్యార్థులపై ప్రవళించి పాఠ్యపుస్తకాల్లో చార్లెస్ డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించాలన్నారు. దీని ద్వారా విద్యార్థులకు నైతికత విలువలు తొలగిపోయి మత ఉన్మాదం అనే కాషాయపు బీజాన్ని నాటుతున్నారన్నారు. అలాగే సైంటిఫిక్ టెంపర్ ని కూడా పూర్తిగా ఎత్తివేసి విద్యార్థులకు సాంకేతిక విజ్ఞానాన్ని దూరం చేస్తున్నారని తెలిపారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి, ప్రజానాట్యమండలి కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి ఆర్ కొండ, కెవిపిఎస్ నాయకులు వేసుపోగు ఎస్సయ్య, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్ సమీర్, ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.



ఎవల్యూషన్ డే ను ఘనంగా జరుపుతున్న దశ్యం

పోర్టల్ ద్వారా ఓటు నమోదు : ఆర్డిఒ

ప్రజాశక్తి - గుడివాడ : ప్రతి ఒక్కరు ఎన్వీఎస్పి పోర్టల్ ద్వారా ఓటు నమోదు చేసుకోవాలని గుడివాడ ఆర్డీవో పద్మావతి కోరారు. శుక్రవారం గుడివాడ హెూమియోపతి కళాశాల నందు ఈఆర్ఓ, ఆర్డీవో పి. పద్మావతి అధ్యక్షతన ఎస్వీఈఈపి కార్యకలాపాలపై హెూమియోపతి కళాశాల విద్యార్థినిలకు సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ కొత్త ఓటుకి అప్లై చేసుకునేందుకు అర్హత కలిగి ఉన్న విద్యార్థులు వెంటనే ఎన్వీఎస్పి పోర్టల్ ఉపయోగించి తమ ఓటుని నమోదు చేసుకునే ప్రక్రియను ఆర్డీవో వివరించారు. అలాగే అక్కడ ఉన్న విద్యార్థినిలకు కొత్త ఓటు నమోదు చేసుకునేందుకై ఫాం-6 లను అందించి ఎస్వీఈఈపి కార్యక్రమం కార్యచరణను విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు వివరించారు. ఈ విధంగా మన స్వాతంత్ర భారతదేశంలో ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్క ఓటరు విధిగా తమ ఓటు హక్కును ఎలక్షన్ సమయంలో తప్పక ఉపయోగించాలని ఆర్డీఓ సూచించారు . ఈ కార్యక్రమంలో ఎఈఆర్ఓ, గుడివాడ కమిషనర్ వి మురళీకష్ణ, తహసిల్దార్ కే.ఆంజనేయులు, రీజనల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఇంచార్జ్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని హెూటల్ ఫార్చ్యూన్ మురళీలో నోరూరించే ఆంధ్రా రుచులతో కూడిన ఆంధ్రా ఫుడ్ ఫెస్టివల్ను ప్రారంభించినట్లు హెూటల్ జనరల్ మేనేజర్ ఎం.వి.ఎన్. విజయకృష్ణ తెలిపారు. శుక్రవారం హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో ఆయన మాట్లాడుతూ, డిసెంబరు 3వ తేదీ వరకు లంచ్, డిన్నర్తో ఆంధ్రా రుచులను హెూటల్లోని జుడియాక్ రెస్టారెంట్ నందు అందిస్తామన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్లో సోమవారం నుండి శనివారం వరకు బఫే డిన్నర్, ఆదివారంనాడు ప్రత్యేకంగా బఫే లంచ్, డిన్నర్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రా, రాయలసీమ, కోనసీమకు చెందిన ప్రసిద్ధ వంటకాలను నిపుణులైన చెఫ్లతో తయారు చేయిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా గారి, నాటుకోడి పులుసు, కోడి పలావు, బీరకాయ రొయ్యల కూర, రాగిసంగటి-నాటుకోడి పులుసు, గోంగూర మటన్, కోడి కుర్మా, పీతల ఇగురు, బొంగులో చికెన్, తవా షిష్ ఫ్రై, కాకరకాయ ఉల్లికారం, బొబ్బట్లు, కొబ్బరితాలింపు, పూర్ణాలు, ముద్దపప్పు, ఆవకాయ పచ్చడి, భీమవరం వంకాయకూర వీటితో పాటు ప్రసిద్ధి చెందిన మిఠాయిలు, పూతరేకులు, సున్నుండలు, లడ్డూలు, పాలతాలికలు, చెక్కెర పొంగలి తదితర నోరూరించే వంటకాలు బఫే డిన్నర్తో అందిస్తామని తెలిపారు. శాఖాహార, మాంసాహార ప్రియులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రుచులను ఆస్వాదించాలని కోరారు. కార్యక్రమంలో సేల్స్ మేనేజర్లు రావూరి పవన్కుమార్, షేక్ జిలాని, ఫుడ్ అండ్ బేవరేజ్ మేనేజర్ సుజిత్, ఎగ్జిక్యూటీవ్ చెఫ్ తేజ, సౌత్ ఇండియన్ సీనియర్ చెఫ్ విజయ్, హెూటల్ సిబ్బంది పాల్గొన్నారు.



జగనన్న లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు : ఎండిఒ

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని ఉంగుటూరు కేంద్రంలో ఏర్పాటు చేసిన జగనన్న హౌసింగ్ లేఅవుట్ నందు సుమారు కోటి రూపాయలతో అన్ని రకాల మౌలిక సదుపాయాలతో పనులు పూర్తి చేస్తున్నామని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. శుక్రవారం లబ్ధిదారుల సమక్షంలో సర్వే రాళ్ళను పెట్టి లబ్ధిదారులకు ఏ రకమైన ఇబ్బందులు లేకుండా ఇల్లు నిర్మించుకునే విధంగా లబ్ధిదారులకు అన్ని రకాల మౌలిక వసతులను ఏర్పాటు చేసి అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జిగా కృప



ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండలం వేలేరు గ్రామానికి చెందిన కొడాలి సత్య ప్రభాకర్ కుమార్తె దీప దైవ కృపకు సీనియర్ జడ్జిగా పదోన్నతి లభించింది. ఆమె కాకినాడ జిల్లా పెద్దాపురం కోర్టులో సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. తూర్పు గోదావరి జిల్లా ఆలమూరు సివిల్ కోర్టులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించారు. వేలేరు గ్రామానికి చెందిన దీప దైవ కప ప్రాథమిక విద్య వేలేరు ఎలిమెంటరీ పాఠశాల లో ను,10 వ తరగతి వరకు హనుమాన్ జంక్షన్ ఐ.సి.ఎం స్కూల్లో చదువుకున్నారు. ఇంటర్మీడియట్ హనుమాన్ జంక్షన్ జె ఎం జె మహిళా కళాశాలలో చదువుకున్నారు. ఏలూరు సి ఆర్ రెడ్డి మహిళ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ లో న్యాయ శాస్త్రం పూర్తి చేశారు. సీనియర్ సివిల్ జడ్జిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న దీప దైవ కప కు పలువురు అభినందనలు తెలియజేశారు.

అబద్ధాలతో ఎంఎల్ఎ కాలయాపన : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ-కోడూరు రహదారి విషయంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అబద్దాలతో కాలయాపన చేస్తున్నారని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం పార్టీ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఇదిగో వేస్తున్న ఇదిగో వేస్తున్నామంటూ ఎమ్మెల్యే రమేష్ బాబు అపోస కల్పనలు సష్టిస్తున్నారు తప్ప రోడ్డు నిర్మాణం మాత్రం చేపట్టడం లేదన్నారు. నియోజకవర్గంలో అధ్వానంగా తయారైన రోడ్ల పరిస్థితుల గురించి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రెండు రోజుల క్రితం బందరు పార్లమెంట్ సభ్యులు కోడూరులో ప్రభుత్వ కార్యక్రమానికి వెళుతూ రోడ్డుపై ప్రయాణించలేక రోడ్డు వీడియో తీసి ముఖ్యమంత్రికి చూపించారంటే నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవాలన్నారు. అదేవిధంగా గత ఏడాది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవనిగడ్డకు వచ్చి రోడ్డు కోసం 35 కోట్లు మంజూరు చేస్తున్నానని ప్రకటించాలని అది నేటికీ ఆచరణకు నోచుకోలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, బచ్చు రఘునాథ ప్రసాద్, ఎలవర్తి చిన్న, బడే సుబ్బారావు, పాల్గొన్నారు

శ్రీనివాస్‌కు జాతీయ స్థాయి పురస్కారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రకృతిలో మనతోపాటు సంచరించే చిరు ప్రాణం, రైతు నేస్తం పిచ్చుక ను కాపాడాలనీ ...లిసేవ్ స్పారోలి ఉద్యమాన్ని నిర్వహించి చిన్నారుల నుంచి పండు ముదుసలి వరకు చైతన్యాన్ని తీసుకువచ్చిన విజయవాడ నగరానికి చెందిన , గొరుపర్తి శ్రీనివాస్ కి జాతీయ స్థాయి డాక్టర్: పట్టాభి సీతారామయ్య పురస్కారం(అవార్డు) లభించింది. 24 నవంబర్,శుక్రవారం ఉదయం గుంటూరులో 2/7 అరండల్ పేట,సి.పి.ఎమ్ కార్యాలయంలో డాక్టర్.పట్టాభి కళాపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు కార్యక్రమంలో త్యాగరాజ సాంస్కతిక సంఘం అధ్యక్షుడలు డాక్టర్: రామరాజు శ్రీనివాసరావు, లవకుశ చిత్రంలో కుశుడు పాత్రధారి వుయ్యూరి నాగసుబ్రహ్మణ్యం, విశ్రాంత ఆంధ్రాబ్యాంక్ డైరెక్టర్ కే.హరిబాబు, విశ్రాంత డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎగ్జిమ్ బ్యాంకు, ముంబాయి బొమ్మన రమేష్ బాబు చేతుల మీదుగా ఈ పురస్కారం (అవార్డు) అందుకున్నట్లు గొరుపర్తి (స్ఫూర్తి) శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

- నూతన పారిశ్రామిక విధానాలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు
- కురుక్షేత్ర-2023 మేనేజ్‌మెంట్ మీట్‌లో వక్తలు
- ఉర్రూతలూగించిన కురుక్షేత్ర-2023


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న భాస్కరరావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : భారతదేశ ఆర్థిక, పారిశ్రామిక వ్యవస్థల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని అందుకు అనుగుణంగా మేనేజ్‌మెంట్ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులు వారి నైపుణ్యాలను మరింతగా పెంపొందించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కరరావు అన్నారు. కురుక్షేత్ర-2023 పేరుతో పీబీ సిద్దార్థ కళాశాల ఎంబీఏ విభాగం ఆధ్వర్యంలో పీబీ సిద్దార్థ ఆడిటోరియంలో శుక్రవారం విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమం ఆద్యాంతం సందడిగా, పోటీతత్వంతో జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పొట్లూరి భాస్కరరావు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రపంచంలో అభివద్ధి చెందిన దేశాల్లో జనాభా నిష్పత్తి క్రమేణా తగ్గుతున్నప్పటికీ, అభివృద్ధి చెందుతున్న మన భారతదేశంలో జనాభా నిష్పత్తి పెరుగుతుందని అందులో యువజనులు 66 శాతంగా ఉన్నారని ఇది దేశ అభివద్ధికి సూచిక అని అన్నారు. ఇటువంటి తరుణంలో దిగుమతులకు ప్రత్యామ్నాయ అవకాశాలు ఏర్పరచుకోవడం, మౌలిక వసతుల అభివద్ధి, డిజిటలైజేషన్, పారిశ్రామిక సరళీకరణ విధానాలు వంటి కారణంగా యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. కళాశాల డీన్ ప్రొఫెసర్ రాజేష్ సి.జంపాల మాట్లాడుతూ, భారతదేశం నాలుగు ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో ఉందని, ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం అవతరించిందని చెప్పారు. 2025 నాటికి మొదటి మూడు స్థానాల్లో మన ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంటుందని ఆయన గణాంకాలతో వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, కురుక్షేత్ర-2023 సమన్వయకర్త డాక్టర్ ఎండీఎస్ రెహమాన్ మాట్లాడుతూ విద్యార్థులు సజనాత్మకతను పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో గడచిన రెండున్నర దశాబ్దాలుగా కురుక్షేత్ర పేరుతో విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కురుక్షేత్ర కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా 40 కళాశాలల నుంచి 600 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరై తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులు బిజినెస్ క్విజ్, యంగ్ మేనేజర్, స్టాక్ గేమ్, హెచ్‌ఆర్ ఈవెంట్, స్టార్టప్ బిజినెస్ ఐడియా, మార్కెట్ మేకర్స్, మిస్టర్ అండ్ మిస్ కురుక్షేత్ర వంటి విభాగాలలో విద్యార్థులు పోటీ పడి తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మిస్టర్ అండ్ మిస్ కార్యక్రమంలో విద్యార్థులు ర్యాంప్ వాక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో పోటీల్లో గెలుపొందిన విజేతలకు కళాశాల యాజమాన్యం, అతిథులు కలిసి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ బి.జయప్రకాష్, డాక్టర్ ఎస్.బి.రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు, డాక్టర్ జె.దుర్గాప్రసాద్, ఎ.ఎస్.ఎన్.లక్ష్మీ, డాక్టర్ గురుప్రసాద్, డాక్టర్ చైతన్యలక్ష్మీ, రంజిత్, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థిని నృత్యం



క్రాంప్టన్ డెకో లైటింగ్ సొల్యూషన్స్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సంస్థ సరికొత్తగా డెకో బాటెన్ లైటింగ్ సొల్యూషన్స్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ వైస్ ప్రెసిడెంట్ అండ్ బిజినెస్ హెడ్ ఎస్.నాయక్ తెలిపారు. నగరంలోని క్రాంప్టన్ సంస్థ కార్యాలయంలో నూతన ఉత్పత్తుల పరిచయ కార్యక్రమం శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త క్రాంప్టన్ డెకో బాటెన్ లైట్లు ఫ్యాన్సీ లైటింగ్‌ను అందించడంతో పాటుగా ఇంటి అలంకరణకు ప్రాధాన్యత ఇచ్చే వాతావరణాన్ని సృష్టిస్తుందన్నారు. స్టైల్, డిజైన్, అత్యుత్తమంగా ఉంటాయని తెలిపారు. ఇటీవల కాలంలో ఎక్కువ మంది వినియోగదారులు వీటి పట్ల ఎక్కువగా ఆకర్షితులవుతున్నారని తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని కొత్త ఆవిష్కరణల దిశగా క్రాంప్టన్ పయనిస్తుందన్నారు.


ఛాంప్‌గా నిలిచిన విద్యార్థులతో యాజమాన్యం

కెయు వెయిట్ లిఫ్టింగ్ ఛాంప్ కెబిఎన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల వెయిట్ లిఫ్టింగ్‌లో కెబిఎన్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబరిచి ఛాంపియన్‌షిప్‌ను సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల వెయిట్ లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ పోటీలు ఇటీవల జాకీర్‌హుసేన్ కళాశాల ఆవరణలో జరిగినట్లు పేర్కొన్నారు. అందులో తమ కళాశాల మహిళా లిఫ్టర్లు వెయిట్ లిఫ్టింగ్‌లో ఓవరాల్ ఛాంపియనిషిప్‌లో ప్రథమ స్థానం పవర్ లిఫ్టింగ్‌లో ద్వితీయ స్థానం, కష్ణా విశ్వవిద్యాలయం స్ట్రాంగ్ మెన్ అవార్డును పవర్ లిఫ్టింగ్‌లో భరత్ కుమార్ సాధించినట్లు కళాశాల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో శుక్రవారం తెలిపారు. బాడీ బిల్డింగ్‌లో అత్యధిక మెడల్స్ తమ కళాశాల విద్యార్థులు సాధించారని తెలిపారు. బెస్ట్ ఫిజిక్ పోటీల్లో తమ విద్యార్థులు ఆరు గోల్డ్ మెడల్స్, సిల్వర్ ఒకటి, బ్రాంచ్ ఒకటి సాధించారని పేర్కొన్నారు. మహిళా విభాగంలో పవర్ లిఫ్టింగ్‌లోను వెయిట్ లిఫ్టింగ్‌లోను ఆరు గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్, నాలుగు బ్రాంచ్ మెడల్స్ సాధించి కష్ణా విశ్వవిద్యాలయంలో తమ కళాశాల కీర్తి పతాకాన్ని ఎగరవేశారని తెలిపారు. త్వరలో దక్షిణ, పడమర రాష్ట్రాల అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు తమ కళాశాల నుండి ఎన్ స్వప్న, వి.రక్షిత, పి.భరత్ కుమార్ ఎంపిక అయ్యారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను వారిని తీర్చిదిద్దిన పీడీ డి.హేమచంద్రరావును కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు టి.శేషయ్య, టి.శ్రీనివాసులు అభినందించినట్లు వివరించారు.

క్వాడ్రాంగ్యులర్ వన్డే టోర్నీ ...

ఇండియా -బి, ఇంగ్లాండ్ విజయం

- ఇండియా బి బ్యాట్స్‌మెన్ అద్భుత ప్రతిభ 199 పరుగులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : బీసీసీఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి) ఆధ్వర్యంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసిఏ) పర్యవేక్షణలో అండర్ -19 క్వాడ్రాంగ్యులర్ వన్డే క్రికెట్ టోర్నీలో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఇండియా -బి, ఇంగ్లాండ్ జట్లు ఘన విజయం సాధించాయి. మూలపాడులోని సిపి గ్రౌండ్స్‌లో ఇండియా -ఎ, ఇండియా - బి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో ఇండియా - బి జట్టు 70 పరుగుల ఆధిక్యతతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత ఇండియా - ఎ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. దీనితో తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియా - బి జట్టు 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 314 పరుగులు చేసింది. జట్టులోని అనిష్ గోశాయ్ అద్భుత ప్రతిభతో 165 బంతుల్లో 199 పరుగులు చేశాడు. మరో బ్యాట్స్‌మెన్ కిరణ్ 35, జయంత్ గోయత్ 33 పరుగులుచేశారు. ఇండియా ఎ జట్టు బౌలర్లు ఆరాధ్య సుక్లా మూడు వికెట్లు, కుమార్ పాండే మూడు వికెట్లు తీసుకున్నారు. అనంతరం 315 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఇండియా - ఎ జట్టు 37.3 ఓవర్లలో 244 పరుగులకు అంతా అవుటై ఓటమి చెందారు. ఇండియా ఎ జట్టు బ్యాట్స్‌మెన్ ముషీర్ ఖాన్ 78, ప్రియాన్షు మోలియా 34, ఉదయ్ శహరాన్ 33 పరుగులు చేశారు. ఇండియా బి జట్టు బౌలర్లు జయంత్ గోయత్ మూడు వికెట్లు, నిశాంత్ రెండు వికెట్లు, పి.విఘ్నేష్ రెండు వికెట్లు తీసుకున్నాడు.

68 పరుగులతో ఇంగ్లాండ్ విజయం...

మరో మ్యాచ్ బంగ్లాదేశ్ - ఇంగ్లాండ్ జట్ల మధ్య జరగ్గా 68 పరుగుల ఆధిక్యతతో ఇంగ్లాండ్ జట్టు ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టు 49.3 ఓవర్లలో పది వికెట్లు కోల్పోయి 265 పరుగులుచేసింది. జట్టులోని బెంకిస్టీన్ 79, హమ్జా షేక్ 41 పరుగులు చేశారు. అనంతరం 266 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ జట్టు 43 ఓవర్లలో 197 పరుగులు మాత్రమే చేసి ఓటమి చెందింది.





పునాది దశ నుంచే సరైన విద్యనందించాలి

సమగ్ర శిక్ష ఎస్పీడీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులను భవిష్యత్తులో ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలంటే వారికి పునాది దశ నుంచే సరైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆంధ్రా లయోలా కాలేజీ ప్రాంగణం ఎస్-జే ఎక్స్ లెన్స్ సెంటర్‌లో సిబిఎస్ఇ అనుబంధ పాఠశాలలో 9-10 తరగతులకు నిర్మాణాత్మక బోధనాశాస్త్రంలో పాఠ్య ప్రణాళికల తయారీ' అంశంపై జరిగిన వర్క్ షాపునకు ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీడీ మాట్లాడుతూ సిబిఎస్ఇ పద్ధతిలో పాఠ్యాంశాలు సులభంగా అర్థమయ్యేలా పాఠ్య ప్రణాళికలు సిద్ధం చేసు కోవాలన్నారు. కంటెంట్‌తో పాటు యాక్టివిటీస్, హైపర్ లింకులు, వీడియోలను పొందు పరచాలని సూచించారు. తర్వలో ఐఐటీ, ఐఎస్ఇఆర్ (తిరుపతి) వారితో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. గ్రేడ్ 1,2 విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యుమరసీ) సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో టీమ్ స్టేట్ లీడ్ ఉషా కుమారి, సిబిఎస్ఇ జాయింట్ డైరెక్టర్ ఎం.వి.కష్ణారెడ్డి, అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్శిటీ నుండి ప్రొఫెసర్లు పూజ (ఇంగ్లీష్), అనుపమ (గణితం), నందన్ (సామాజిక శాస్త్రం), ఎల్ఎఫ్ఇ, శామో, ఎస్సీఈఆర్టీ ప్రతినిధులు పాల్గొన్నారు. పాఠ్య ప్రణాళిక రూపకల్పనలో సహకారమందించిన క్రిస్ప్, అజీమ్ ప్రేమ్ యూనివర్శిటీ బందాలకు కతజ్ఞతలు తెలిపారు.


మాట్లాడుతునన ఎస్‌పిడి బి.శ్రీనివాసరావు